Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

# Padmavati Raga Nakshatra Malika

*K. Someswari M.A(Music), Music Teacher*
*Z.P.Girls High School,Chodavaram,*
*Anakapalli (Dt), A.P.*
*e-mail:ksomu.009@gmail.com*

***Abstract***

*Sriman Tirumala Nallan Chakravarthy Venkata Narayanacharyulu (alias T N C V) is a vocalist, versatile veena player, renowned musicologist, composer and a good teacher belongs to Andhra region. He has made his scholarship widely known to the public with various compositions. As a devotee of Sri venkateswara swamy and Padmavati he began compose kirtana-s in simple form. Among them Padmavati Raga Nakshatra Malika is a special work with 27 various ragas in the praise of Godess Padmavati.*

***Aim***

*This paper is intended to highlight the importance of the work in limited practical manner.*

***Keywords:*** *T N C V, Kirtana-s, Padmavati Raga Nakshatra Malika, Musicologist.*

## పద్మావతి రాగ నక్షత్ర మాలిక

### పరిచయం

సంగీతం మోక్షసాధకం. త్యాగరాజాది వాగ్గేయకారులు సంగీతోపాసన ద్వారా తమ జీవితాలను సార్ధకం చేసుకుని కైవల్యసిద్ధిని పొందారు. కొందరు తమ భావజాలాన్ని రచనల రూపంలో, ఇంకొందరు పాటలను, పాఠాంతరాలను తమదైన బాణీలుగా తరువాతి తరాల వారికి అందించారు. లక్ష్య, లక్షణాల రూప ంలో సంగీతం సజీవ స్రవంతిలా భావితరాల వారికి అందించడంలో మన పూర్వీకులు చేసిన కృషి ప్రశంస నీయం. త్రిమూర్తుల కాలం తరువాత19,20వ శతాబ్ధాల్లో సంగీత రచనలన్నీ అధిక శాతం తెలుగులోనే రచి ంపబడ్డాయి. సంగీత వ్యాప్తికి తెలుగు భాష ప్రధాన మాధ్యమంగా అలరారింది. ఆ తరుణంలోనే ఆంధ్రదేశం లో అనేక మంది వాగ్గేయకారులు సంగీతంలోని వివిధ ప్రక్రియల్లో అనేక రచనలు చేసి ప్రసిద్ధులయ్యారు.

ఆలాంటి వారిలో పేరెన్నికగన్న ఆధునిక వాగ్గేయకారులు శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకటనారా

Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

యణాచార్యులు. అనేక లక్ష్య లక్షణ గ్రంథాలను రచించడమే కాకుండా స్వయంగా ప్రచురించి మన కర్నాటక శాస్త్రీయ సంగీతంలోని ఎంతో విలువైన సమాచారాన్ని గ్రంథాల రూపంలో మనకందించారు. వీణాచార్యునిగా, గాత్ర సంగీతజ్ఞునిగా, గురువుగా, వాగ్గేయకారునిగా, లక్షణకారునిగా, పరిశోధకునిగా, గురుకుల నిర్వాహకునిగా అనేక కోణాలలో ఆయన ప్రజ్ఞాపాటవాలు మనకు ద్యోతకమవుతాయి. 300లకు పైగా వివిధ రచనలు చేయడమే కాకుండా అనేక అన్నమాచార్య సంకీర్తనలకు బాణీలను సమకూర్చారు. ఆయన రచనల్లో వేటికవే ప్రత్యేకమైనవిగా చెప్పుకోవచ్చు. వంద రాగాలు, 35 తాళాలతో ఆయన రచించిన "జాతిభేద సప్త తాళ సహిత శతరాగరత్నమాలిక "ప్రత్యేకమైన రచనగా నిలిచి ఆయన కీర్తిపతాకగా అలరారుతోంది. అలాగే పద్మావతి అమ్మవారిపై రచించిన 'పద్మావతి రాగ నక్షత్ర మాలిక' 27 రాగాలలో 27 నక్షత్రాలకు అన్వయించిన విధానం విలక్షణమైనదిగా ప్రసిద్ధమైంది. అందులోని ఒక కీర్తనను ఉదాహరణగా తీసుకుని సంగీత, సాహిత్య విశేషాలను విశ్లేషించడం ద్వారా పద్మావతి రాగనక్షత్ర మాలికలోని ప్రధానాంశాలను వివరించే ప్రయత్నం చేయడమే ఈ వ్యాసం ముఖ్యఉద్దేశ్యము.

**జీవిత విశేషాలు**

శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకట నారాయణాచార్యులు(టిఎన్‌సివి నారాయణాచార్యులు) 19వ శతాబ్దానికి చెందిన ఆధునిక వాగ్గేయకారులు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశంజిల్లా అద్దంకి మండలం తక్కెళ్లపాడు గ్రామంలో లక్ష్మమ్మ, రాఘవాచార్య దంపతులకు జన్మించారు. ముందుగా వీరు గాత్రసంగీతాన్ని ప్రారంభించి తరువాత వీణావాయిద్యమును అభ్యసించారు. మొదటి గురువు వీరి తండ్రిగారే. గురుకుల సాంప్రదాయంలో విద్యను కొనసాగించిరి. వీరు గాత్రమునందు, వీణ యందు కఠోర సాధన చేసి అపారమైన పాండిత్యమును సాధించిరి. ప్రఖ్యాతి చెందిన ఆస్థానములలో తమ అపారమైన ప్రతిభను ప్రదర్శించి అందరి మన్ననలను పొందారు. 20వ ఏట నుండి రచనలు చేయడం ప్రారంభించారు. నాట్యశాస్త్రము, సంగీత రత్నాకరము, స్వరమేళకళానిధి, చతుర్దండి ప్రకాశిక మొదలైన అనేక పూర్వీకమైన లక్షణ గ్రంథములన్నింటినీ అభ్యసించి గొప్ప పాండిత్యమును గడించిరి. శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల భక్తుడైన వీరు అనేక సులభమైన రచనలు చేయడంతో పాటు తరువాతి రోజుల్లో కఠినమైన రచనలు కూడా చేసిరి.

**సంగీత సేవ**

కేవలం గాత్ర, వీణా వాయిద్య సంగీత సాధకుడిగా మాత్రమే గాక విలక్షణమైన రీతిలో అనేక రచనలు చేసిరి. లక్ష్య, లక్షణ విభాగాల్లో ఎంతో ప్రసిద్ధమైన రచనలుగా అవి పేరెన్నికగన్నవి. 35 తాళాలు, వంద రాగాల్లో ఇతర వాగ్గేయకారులు ఎవరు చేయని ప్రయోగాత్మక రచన 'జాతిభేద సప్తతాళ సహిత శతరాగ

రత్నమాలిక'1941లో పూర్తి చేసి ప్రచురించారు. స్వర సాహిత్య రచన 'సరిగమా పాదసని పంచరత్నాలు' - 1951, పద్మావతి రాగ నక్షత్ర మాలిక -1953, అలాగే 'గాంధర్వ వేదామృతం' (లక్షణగ్రంథం) 1957, శ్రీవేంకటేశ్వర స్తోత్ర సహిత బంధస్వరావళి, అన్నమాచార్య సంకీర్తన స్వరకుసుమాంజలి-1960, శ్రీ తల్పగిరి రంగనాథస్వామి కీర్తనలు -1961లో పూర్తి చేసి మన కర్నాటక శాస్త్రీయ సంగీతంలోని విలక్షణతను, వైశిష్ట్యాన్ని ప్రకటించారు. ఆంధ్ర యూనివర్శిటీ మ్యూజిక్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్‌గా, మద్రాస్ మ్యూజిక్ అకాడమీ ఎక్స్‌పర్ట్ మెంబర్‌గా పనిచేసిరి. వీరు లాక్షణికులు, వైణికులు, గాయకులు, స్వరకర్త, గొప్ప ఉపాధ్యాయులుగా సేవలందించిరి.

బిరుదులు - సంగీత శాస్త్ర ప్రవీణ, వైణిక శిరోమణి, వీణాచార్య.

**పద్మావతి రాగ నక్షత్ర మాలిక విశేషాంశాలు**

పద్మావతి రాగ నక్షత్ర మాలిక గేయప్రబంధము. అద్భుతమైన సంగీత, సాహిత్య విలువలతో కూడిన 27 కృతుల సమాహారము. 27 రాగాలలో ఆది, రూపక, మిశ్రచాపు తాళాలలో శ్రీపద్మావతి అమ్మవారిని కీర్తిస్తూ రచించబడినది. లక్ష్య, లక్షణ సమన్వితంగా సాగే ఈ కృతుల్లో వాగ్గేయకారుని సంపూర్ణ జ్ఞానం ఆవిష్కృతమవుతుంది. భక్తి రస ప్రధాన రచన. సంగీత త్రిమూర్తుల శైలిని అనుసరించినట్లు విశదమవుతుంది.
27 నక్షత్రాలు, రాగాల ఎంపిక, చిట్టస్వరము వంటి అంశాల్లో ముత్తుస్వామి దీక్షితులను, సాహిత్యపు పోకడ, భక్తిభావన, వర్ణన విషయంలో త్యాగరాజస్వామి వారిని, రూపకం, మిశ్రచాపు తాళాల్లో సాహిత్యాన్ని నిబద్ధించడం పరిశీలిస్తే శ్యామశాస్త్రి ప్రభావం ఆయనపై స్పష్టంగా వున్నట్లు తెలుస్తోంది. అద్భుతమైన సంగతులతో, మధ్యమ, పై కాల స్వర ప్రయోగాలతో చక్కటి తాళ ప్రస్తారములతో రచించిరి. ఇందు స్వరాక్షరములు ఎక్కువగా వాడిరి. ఇందులోని కృతులు సమ, అనాహత గ్రహములలోనే ప్రారంభించబడినది. కృతి అలంకారిక ప్రయోగాలైన చిట్టస్వరము మొదలగునవి ఉపయోగించిరి. 'అభోగి' రాగముతో ప్రారంభించి 'శ్రీ' రాగముతో ముగించిరి. ప్రసిద్ధరాగాలైన తోడి, ధన్యాసి, మాయామాళవగౌళ, భైరవి, దేవగాంధారి, ఆరభి, కల్యాణి వంటి ప్రముఖ రాగాలతో పాటు జయమనోహరి వంటి అపూర్వ రాగాల్లో కూడా రచన చేశారు. ప్రస్తుతం విశేషంగా వాడుకలో వున్న ఆది, రూపక, మిశ్రచాపు తాళాలనే వాడిరి. రాగములోని సూక్ష్మ గమకాలను, ప్రసిద్ధ సంగతులను పొందుపరిచారు. చరణంలోని ఉత్తరాంగ భాగం (అనుబంధం) అనుపల్లవిలా వుండటం , రసభావన, కృతులకు మంచి అందాన్ని, పటుత్వాన్ని చేకూర్చేలా రచించిన విధానాన్ని గమనిస్తే త్యాగరాజస్వామి వారి ప్రభావం వీరిపై ఎక్కువగా ఉన్నదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

ఈ కీర్తనల యందు సాహిత్యమంతయు శ్రీపద్మావతి అమ్మవారిని స్తుతిస్తున్నట్లు ఉండును. శ్రీపద్మావతి దేవిని తల్లిగా భావించి రచయిత తాను బిడ్డగా మారి అనేక రకములుగా గారాబముగా పసిబిడ్డవలె మారాము చేయునట్లు రక్షించమని వేడుకొనుట, ఆటపట్టించుట, బ్రతిమలాడుతూ గడుసు తనముతో బెదిరించుట వంటివి కృతుల యందు కానవచ్చును. తెలుగు భాషలోనే కాకుండా సంస్కృత భాషలోను కొన్ని కృతులను రచించిరి. ఇందు ఛందో నియమములగు యతి, ప్రాస, శబ్ధాలంకారములు ఉపయోగించిరి. అమ్మవారికి గల అనేక నామములను కృతులయందు చక్కగా పొందుపరిచిరి. ముఖ్యముగా అంత్యానుప్రాసను విరివిగా వాడిరి. ఈ గేయ ప్రబంధము నందు వాగ్గేయకారుడు టిఎన్‌సివి రచించిన కీర్తనల

క్రమ పట్టిక


| సంఖ్య | కీర్తనారంభము | రాగము | తాళము | పేజీ |
|---|---|---|---|---|
| 1. | సరసిజముఖి | అభోగి | ఆది | 1 |
| 2. | పద్మావతి | తోడి | ఆది | 4 |
| 3. | నీ దయ నాపై రాదా | ధన్యాసి | ఆది | 7 |
| 4. | వదలకమ్మ | మాయామాళవగౌళ | ఆది | 10 |
| 5. | కలియుగదైవమా | సావేరి | ఆది | 12 |
| 6. | అఖిలాండేశ్వరి | చక్రవాకం | ఆది | 15 |
| 7. | సరగున బ్రోవవె | భైరవి | ఆది | 18 |
| 8. | సదా నీదు స్మరణ | ఆనందభైరవి | రూపకం | 21 |
| 9. | ఎవరమ్మా | రీతిగౌళ | మిశ్రచాపు | 23 |
| 10. | పతితపావని | శ్రీరంజని | ఆది | 25 |
| 11. | తనయునిపై | జయమనోహరి | ఆది | 28 |
| 12. | అలుకయేల నాపై | కాంభోజి | ఆది | 31 |
| 13. | నిన్ను బొగడ తరమా | మోహన | రూపకం | 33 |
| 14. | చంద్ర సహోదరి | దేవగాంధారి | రూపకం | 36 |
| 15. | మోహనరూపుని | కురంజి | ఆది | 39 |

| | | | | |
|---|---|---|---|---|
| 16. | వీనులవిందగు | అఠాణా | ఆది | 41 |
| 17. | ఏపూజ జేసితినో | ఆరభి | రూపకం | 43 |
| 18. | ఆదరించి బ్రోచు | శుద్ధసావేరి | ఆది | 45 |
| 19. | నిత్యానందమయమగు | బేగడ | మిశ్రచాపు | 48 |
| 20. | పలుమారు నిన్నుపాడి | పంతువరాలి | రూపకం | 51 |
| 21. | ఎందేగితివమ్మ | పూర్వీకల్యాణి | మిశ్రచాపు | 53 |
| 22. | భుక్తిముక్తులిచ్చు | సింహేంద్రమధ్యమం | ఆది | 56 |
| 23. | శుభసమయమమ్మ | హైమావతి | ఆది | 58 |
| 24. | ఎంతని నేవేడుకొందు | వాచస్పతి | రూపకం | 61 |
| 25. | నీకు దోచదేలనమ్మ | కల్యాణి | రూపకం | 63 |
| 26. | శ్రీమహాలక్ష్మి | సారంగ | ఆది | 65 |
| 27. | మనవిని చేకొన్న | శ్రీ | ఆది | 67 |

**విశ్లేషణ**

**సరసిజముఖి- అభోగి- ఆదితాళం**

శుద్ధ సాహిత్యం

**పల్లవి**

సరసిజముఖి సారసనయనే - సఫలమనోరధ సాధన శుభదే ॥ సరసిజ ముఖి ॥

**అనుపల్లవి**

హరివక్షఃస్థల స్థిరనివాసిని - సురుచిర మంగళ సుఖస్వరూపిణి ॥ సరసిజ ముఖి ॥

**చరణం**

భవభయభంజని భక్తజనావని - భావిత నిజగుణ భవ్యప్రదాయిని

భువి పరదేవతే సువిమల చరితే - భవనుత సద్గుణే పాహినారాయణి ॥ సరసిజ ముఖి ॥

**తాత్పర్యము** - తామర పువ్వులాంటి అందమైన ముఖంతో శ్రీహరి వక్ష స్థలంలో నివాసముండే మంగళ దాయిని సర్వశుభప్రద, పరదేవత అయిన పద్మావతి అమ్మవారిని శరణువేడుకుంటున్నాను అని వాగ్గేయకా

Pranav Journal of Fine Arts
(A Peer Reviewed Quarterly Online Journal)
ISSN:2582-9513

రుడు అమ్మవారిని కీర్తిస్తున్నాడు. పద్మసరోవరంలో తామర పుష్పంలో జన్మించిన అమ్మవారి ముఖం కూడా తామరలానే వున్నదని ఉపమానంగా చెప్పడం ఇందులోని సాహిత్య విశేషం. కాగా, సంస్కృత పద ప్రయోగా త్మకంగా సులభశైలిలో ఈ వర్ణన ఉండడం మరో విశేషం. ఇక సంగీతం కూర్పు విషయానికి వస్తే సాహిత్యా నికి అనువైన అభోగి రాగాన్ని ఎన్నుకున్నారు.

**అభోగి రాగ లక్షణం**

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం. ఉపాంగ, ఔడవ రాగం. పంచమ, నిషాదాలు వర్జ్యాలు.

మూర్ఛన **ఆరోహణ** - స రి గ మ ద స **అవరోహణ** - స ద మ గ రి స

**స్వరస్థానములు** - షడ్జం, చతుశృతి రిషభం, సాధారణ గాంధారం, శుద్ధ మధ్యమం, చతుశృతి దైవతం.

రెండక్షరాల జాగాతో దైవత స్వరంతో రచన ప్రారంభమవుతుంది. దెబ్బకు రెండక్షరాల చొప్పున నడిచేలా ఆది తాళంలో రచన వుంటుంది. రిగ మామా, దసదసరి, రిగారిసా, దస రీగరి వంటి ప్రయోగాలతో రచనకు మరింత సొబగులను జోడించారు. మగగరి, సదదస వంటి సంవాది, జంట ప్రయోగాలు రంజకత్వాన్ని చేకూర్చాయి. మంద్ర స్థాయి దైవతం నుంచి తారస్థాయి మధ్యమం వరకు రాగం నిడివిని పూర్తి స్థాయిలో వినియోగించుకుని కృతిని మలిచిన శైలి అద్భుతం.

పల్లవి

1) ; * ద సं , దమా మగ గ రి రి గ సా|; రి గా రి సా |రీ గా మా;||

; * స ర , సిజ ము. . . ఖి . . | ; సా . ర స |న య నే; ||

; *ద సं , ద మా మగ గ రి రి గ సా|; రి గా రి సా|మ గ రి గ మా||

; *స ర , సి జ మ . . . ఖి . . | ;సా . ర స | న . య . నే ||

; *రి గ, మ దా దా సాं సాं సాं|; ద సాं ద మా| మగ గ రి స రి గ రి||

; *స ఫ ,ల మ నో . ర థ |; సా . థ న |శు . భ . దే . . . ||

2) గమ* ద సं , ద మా మ గ గ రి రి గ సా|;రి గా రి సా |మగ రి గ మా;||

. . * స ర , సి జ ము . . . ఖి . .|; సా . ర స |న . య . నే ; ||

;* రి గ ,మ దా దా సా ద స స రి| సా ద సా ద మా| దమ గ మ గరి  స రి||

; * సఫ ,ల మ నో . ర . ధ . | . సా . ధ న | శు . . భ . . దే . ||

3. గమ ద స , ద మా మ గ గ రి రి గ సా|;రి గా రి సా| మగ రి గమా||

. . స ర , సి జ ము . . . ఖి . . |;సా . ర స | న . య . నే ||

;*రి గ, మదాదా సామదద స| స రి ద సా దమా |దమగ మగరి స రి||

;*సఫ ,ల మ నో . ర . ధ . | . . సా . ధ న |శు . . భ . . దే . ||

గమ *

. . * ॥ సరసిజ ముఖి ॥

అనుపల్లవి

1 ;*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ| సా;సాసా||

;*హ రి, వ . క్షః; స్థ ల |; స్థి ర ని .| వా; సి ని||

2 ;*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ|సా;దస <u>రీగరి</u>||

;*హ రి, వ . క్షః; స్థ ల |; స్థి ర ని .|వా; సి . ని . .||

3 సరి*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ| సా;సాసా||

. .*హ రి, వ . క్షః; స్థ ల |; స్థి ర ని .| వా; సి ని||

;*రి గ ,మమా;గా, గరీ|; స సా దమా |మగరిస సరిగరి||

;*సురు,చి ర ;మం,గళ|; సుఖ స్వరూ |పి . .. ణి . . . ||

గమ*

. . * ॥ సరసిజ ॥

చరణం

1);* మ మ, మ మా మా; మా మా|; గా, రి సా| రీ గా మా మా||

;* భ వ , భ య భం; జ ని |; భ , క్త జ| నా . వ ని ||

2);* మ మ, మ మా మా; మా మా|; గా, రి సా| రీ గా మ గ రి స||

;* భ వ , భ య భం; జ ని |; భ , క్త జ | నా . వ . ని . ||

3) రి గ * మ మ ,మ మా మా; మగ రి స| రి గ గా, రిసా| రీ గా మ గ రి స||

. . * భ వ , భ య భం; జ . ని . | . . భ , క్త జ| నా . వ . ని . ||

అ - 1) ;*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ|సాసాసా ;||

;*భు వి, ప ర దే; వతే |;సు విమల |చ రి తే ; ||

2) ;*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ|సాసా దస రీగరి||

;*భు వి, ప ర దే; వతే |;సు విమల |చ రి తే . . . . ||

3) ;*ద స, ద సా రీ; గా రీ|; స రీ గ రీ|సాసాసా ;||

;*భు వి, ప ర దే; వతే |;సు విమల |చ రి తే ; ||

;*ರಿ ಗ ,ಮಮಾ;ಗಾ, ಗರೀ|; ಸ ಸಾ ದಮಾ |ಮಗರಿಸ ಸ ರಿ ಗರಿ||

;*భ వ, నుత ; స, ద్గుణే|; పా . హి నా |రా . . . య . ణి . ||

గమ*

. . * ॥ సరసిజ ॥

**ముగింపు**

ఆధునిక వాగ్గేయకారుల్లో విలక్షణమైన శైలిలో రచనలు చేసిన టిఎన్‌సివి నారాయణాచార్యుల వారి రచనలు తరువాతి తరాల వారికి తెలియజేయవలసిన బాధ్యత అందరిది. పద్మావతి రాగనక్షత్ర మాలిక ఆంధ్ర యూనివర్శిటి సంగీత విద్యార్థులకు సిలబస్‌గా బోధించబడినట్లు తెలుస్తోంది. సరైన శిష్యపరంపర లేకపోవడం, రచన తెలుగులో వుండడం, తగిన ప్రచారం లేకపోవడంతో ఇంత మంచి గ్రంథం శ్రోతలకు చేరువకాలేకపోయిందని నా అభిప్రాయం. ఒక్కో రచనను తీసుకుని నొటేషన్ ఆధారంగా ఆలపించి ప్రచార మాధ్యమాల ద్వారా అందుబాటులోకి తీసుకువస్తే త్వరలోనే ఇవి కచేరీలలో ప్రధానాంశాలుగా తీసుకుని అందరూ పాడుకునే అవకాశం వుందని నా నమ్మకం.

**ఉపయుక్త గ్రంథాలు**

1. పద్మావతి రాగ నక్షత్ర మాలిక, మొదటి కూర్పు, వెల్‌కం ప్రెస్, గుంటూరు. 1953.

2. వీణాచార్య జీవిత చరిత్ర (శ్రీమాన్ తి.న.చ. వేంకటనారాయణాచార్యులు) రచయిత - శ్రీమాన్ ఉభయ భాషా ప్రవీణ వి. వి. నరసింహాచార్యులు, 1963.

3. అన్నమాచార్య సంకీర్తన, స్వరకుసుమాంజలి, మొదటి కూర్పు, రచయిత - టిఎన్‌సివి నారాయణా చార్యులు, వెల్‌కం ప్రెస్, ప్రైవేట్ లిమిటెడ్, గుంటూరు -2